# మృతుల కుటుంబాలను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



**నల్లబెల్లి,ఆగస్టు 10 (ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామనికి చెందిన ఎండి సర్వర్ అనారోగ్యంతో ఆదివారం మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతుని కుటుంబానికి చేరుకొని ఎండి సర్వర్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరంఇటీవల అనారోగ్యంతో మరణించిన కొత్తగట్టు రవీందర్- తంగెళ్ల రామస్వామిల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారామ్, పాండవులు రాంబాబు, నాగేల్లి శ్రీనివాస్, సామల దేవేందర్, గుమ్మడి వేణు, వేల్పుల రవి, ఎండి సద్దాం హుస్సేన్, మెడిపెల్లి రాజు గౌడ్. నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నెక్కొండ ఆగస్టు 10 ప్రజాజ్యోతి :**
నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, హరీష్ రెడ్డికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. నాయకులు ఆయన ప్రజాసేవను, మార్కెట్ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైలారం లో గ్రామ దేవతలకు బోనాలు

## కులాల కతీతంగా గ్రామం మొత్తం బోనాల సందడి

## గ్రామ దేవతలకు నైవేద్యాల సమర్పణ



**రాయపర్తి ఆగస్టు 10 ప్రజా జ్యోతి** :మండలంలోని మైలారం గ్రామంలో ఆదివారం శ్రావణమాసం సందర్భంగా గ్రామంలోని అన్ని కులాల వారు సమిష్టిగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. శివసత్తుల పూనకాలు మారెమ్మ ముత్యాలమ్మ కు ప్రత్యేక పూజలు నైవేద్యాలు సమర్పణ నిర్వహించారు. గ్రామ దేవతలు తమ పిల్లాపాపలను తమ కుటుంబాలను పాడిపంటను అభివృద్ధి చెందాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని వారు దేవుని ప్రార్థించారు.

# బయ్యారంలో ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు

**బయ్యారం, ఆగస్టు 10. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలను మండలంలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం బయ్యారం, రంగాపురం, కొత్తపేట, వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో, ముత్యాలమ్మ పండుగ ఆడబిడ్డల కుమ్మరి,వడ్ల వారి బోనాల వేడుకలను ముందుగా ఆయా గ్రామాల్లో గ్రామ దేవతలకు మొక్కులు నిర్వహించారు.అనంతరం ముత్యాలమ్మ తల్లికి స్తానికులు,మహిళలు మొక్కులను చెల్లించారు.తమ ఇష్ట దైవమైన, గ్రామ దేవతకు తమ కోరిన కోరికలకు, మహిళలు బోనాల మొక్కులతో ఘనంగా తల్లికి మొక్కులను చెల్లించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ తల్లి గుడి చుట్టూ, ప్రదక్షణలు నిర్వహించి, తమ వెంట తీసుక వచ్చిన పసుపు, కుంకుమ చీర,సారేలతో తల్లికి మొక్కులను చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతల గుడుల చుట్టూ ప్రభల ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ లు ప్రదక్షిణలు నిర్వహించారు.ఈ సంవత్సరం



ఆయురారోగ్యాలతో ఉండి, తమ పాడిపంటలు సమృద్ధిగా పండాలని ముత్యాలమ్మ తల్లి దైవాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ముత్యాలమ్మ గ్రామ కమిటీ నిర్వాహకులు ముత్యాలమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# నెక్కొండ మండల బంజారా సేవాలాల్ సమాజ్ అధ్యక్షుడిగా బిచ్చా నాయక్

**నెక్కొండ, ఆగస్టు 10 ప్రజాజ్యోతి :**
నెక్కొండ మండలంలోని బంజారా సేవాలాల్ సమాజ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి బంజారా సేవాలాల్ మహారాజ్ సమితికి చెందిన 75 మంది సభ్యులు హాజరయ్యారు. సమాజ్ ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి సమక్షంలో, భూక్య బిచ్చా నాయక్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఉప అధ్యక్షుడిగా మూడ్ శ్రీనివాస్, కోశాధికారిగా మాలోతు సూర్య ప్రకాష్, కార్యదర్శులుగా ఆంగోతు స్వామి, భూక్య రవి, బాదావత్ రమేష్, గుగులోతు మోహన్లను నియమించారు. అలాగే, గౌరవ అధ్యక్షులుగా గుగులోతు బోజ్య నాయక్, బానోతు బాలాజీ, మాలోతు భాస్కర్, మూడ్ సురేష్లను ఎన్నుకున్నారు. ఈ నియామకాలను అందరూ స్వాగతించారు.నూతన అధ్యక్షుడిగా



ఎన్నికైన బిచ్చా నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బంజారా సమాజ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఎటువంటి అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడకుండా అందరి నమ్మకాన్ని నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ నూతన కార్యవర్గం అంతా కలిసి సమాజ్ అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు.

# విద్య ద్వారా నిరక్షరాస్యతనుఅంతం చేయాలి

## - చెట్లను,అడవులను రక్షించాలి

## - పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలని,విద్యార్థులకు విద్య అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపవచ్చని పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మండలతోగు గుత్తికోయగూడెంలో నూతనంగా నిర్మించిన పాఠశాలను మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..గుత్తికో గూడాలలో చిన్నారులకు విద్య అందించాలని ప్రభుత్వ పాఠశాలలు, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తుందని,ఈ ప్రాంతం అభయారణ్యంలో ఉండడం ద్వారా అనుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఈ తరుణంలోనే ఈ ప్రాంతంలోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో పీపుల్స్ హెల్పింగ్ సెంటర్ ఎన్జీఓ సంతోష్ 2020 కరోనా నుండి ఈప్రాంతంలో మాతో కలిసి తమ సేవలను అందిస్తున్నాడని,చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం గతం సంవత్సరంలో తక్కల్లపాడులో స్కూల్ నిర్మించారని,నేడు ఇక్కడ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, సహకరించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.విద్య అందరి ప్రాథమిక హక్కు అని, గిరిజన ప్రాంతాలలో స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో మౌళిక వసతులు కల్పిస్తూ,విద్యనుఅందించడంజరుగుతుందని అన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీందర్,చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ రెడ్డి,మండల అధికారులు,ఎన్జీఓలు సంతోష్,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల గొంతు కోసిన గ్రానైట్ కంపెనీ

**గ్రానైట్ కంపెనీలలో ఉద్యోగాలు వస్థాయని నమ్మించి మోసం చేస్తారా.**






**ఎల్కతుర్తి, ఆగస్టు 10, (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం లోని గోపాల్‌పూర్- ఎల్కతుర్తి మధ్య బాట ఉంటే రైతులకు మేలు జరుగుతుందని అప్పటి లీడర్ వెంకట్రావు రైతుల భూముల నుంచి ఎడ్లబండ్ల బాట తీసారు రాను రాను బాటను వెడల్పు చేసారు. గుట్టలనుతవ్వేటోళ్లు తవ్వక పోయిండ్లు కానీ, రోడ్డు బాగు చేయలేదు,వాళ్లెవరో గ్రానైట్ వ్యాపారం చేస్తనంటే గత ప్రభుత్వం అనుమతులిచ్చింది. మండలం లోని నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తయని నమ్మించింది, కానీ ఉద్యోగాలు లేవు, వున్న ఉద్యోగాలు ఇతర రాష్ట్రం వారికే ఇస్తున్నారు. రైతులు పొలాలకు వెళ్లే రోడ్డును ధ్వంసం చేస్తున్నా పట్టించుకోవడం లేదు, ప్రకృతిని ధ్వంసం చేస్తూ కెమికల్ డస్ట్ ను ఈ నేలపై ఇంకిస్తూ క్యాన్సర్లకు కారణమవుతున్న గ్రానైట్ కంపెనీల ఓనర్లపై ఎలాంటి చర్యలు లేవు.అడుగడుగున నిబంధనలు తుంగలో తొక్కినా ఆఫీసర్లు నెలనెలా లంచాలకు మరిగి పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.వర్షాలు పడితే మట్టి రోడ్డు అధ్వాన్నంగా మారుతున్నది. మామూలు రోడ్డుపై వందల టన్నుల లోడుతో లారీలు రయ్యిమని దూసుకెళ్తాయి,ఎండకొడితే రోడ్డుపై విపరీతంగా దుమ్ము లేస్తది ఉదయం ఓ ట్రిప్పు,సాయంత్రం ఓ ట్రిప్పు నీళ్లు చల్లి వాళ్ల వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఆ దరిలో వెళ్ళే గ్రానైట్ వ్యాపారస్తులు కార్ల డోర్లు పైకి ఎక్కించి ఏసీలు వేస్తే వ్యాపారులకు దుమ్ము, బురద కనిపించదు. దుమ్ము బురదతో ఇబ్బంది అంతా ఆ దారిలో వెళ్లే రైతులకు ఎమ్మార్వో కార్యాలయం కు వివిధ పనుల గురించి వచ్చేటువంటి ప్రజలకు విపరీతమైన అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాపోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి అని రైతులు ప్రజలు తెలియచేస్తున్నారు.

# బీజేపీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోంది

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 10, (ప్రజా జ్యోతి):**
రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. దేశ ఎన్నికల సంఘం, బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ, దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపిస్తూ, పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ "ప్రజలు క్షేత్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు జాగ్రత్తగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "భారత రాజ్యాంగంలో కీలకమైన ఓటు వ్యవస్థను ధ్వంసం చేస్తూ, అధికారం కోసం బీజేపీ చేస్తున్న తంతును బహిర్గతం చేయడం మా బాధ్యత. ఈ విషయాన్ని గ్రామం నుంచి దేశస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాలి" అని పేర్కొన్నారు.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్‌లో ప్రత్యేక పీపీటీ నిర్వహించారు. ఇందులో రాహుల్ గాంధీ ఓటు దోపిడీపై వివరణాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ డాక్టర్ కడియం కావ్య , మాజీ ఎంపీలు సిరిసిల్ల రాజయ్య , పసునూరి దయాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్, పీసీసీ నాయకులు పులి అనిల్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ , ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,పోతుల శ్రీమాన్,సయ్యద్ విజశ్రీ రాజాలీ, వేముల శ్రీనివాస్ లు, మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు బంక సరళ, బొమ్మతి విక్రమ్, దేవేందర్ రావు, అజీజ్ ఉల్లా, రామకృష్ణ, బ్లాక్ అధ్యక్షులు అంకుస్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు భీమా దరఖాస్తులకు ఆహ్వానం

**మరిపెడ,ఆగస్టు10(ప్రజాజ్యోతి):**
భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ రోఫర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మరిపెడ మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్ సూచించారు.ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు .రైతు బీమా లో నామిని పేరు మరియు ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడా అవకాశం ఈ నెల 12 తేదీ వరకు మాత్రమే.18 నుంచి 59 సంవత్సరాల వరకు మాత్రమే అర్హులు అనగా14-08-1966 నుండి 14-08-2007 వరకు మాత్రమే.దీనికి కావలసిన ధృవ పత్రాలు...రైతు బీమా అప్లికేషన్ ఫారం,రైతు పట్టా పాస్ బుక్,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డ్,మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించండి అని అన్నారు.

# హామీలు విస్మరించిన ప్రభుత్వంపై సీపీఐ(ఎం) నిరసన




**హసన్‌పర్తి, ఆగస్టు-10(ప్రజాజ్యోతి):**
బీసీలకు 42% రిజర్వేషన్ హక్కు, భిక్ష కాదని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు, కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ%ొ% ప్రభుత్వం హామీలు ఇచ్చి ఇప్పుడు మౌనం పాటిస్తుంది. బీసీలపై మోసం చేస్తే గద్దె దింపుతాము అని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, సామాజిక న్యాయం మాటలకే పరిమితమైతే వీధుల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, పుల్ల అశోక్, వేలు సుమన్, నాంపల్లి మౌనిక, కార్యకర్తలు ఎం.అనిఫా, అజీమా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి కుటుంబానికి అండగా మధుసూదన్ రెడ్డి



**పరకాల, ఆగస్టు 10, (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి పల్లె యువ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జన్ను కుమారస్వామి. అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి సంతాపం తెలిపి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారితోపాటు పరకాల మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్, గ్రామ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు, గ్రామ యూత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.